ప్రజాశక్తి

Vol. 2, no. 102

(Apr. 17, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 102

(Apr. 17, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 17—4—47 గురువారం [సంచిక 102

సోషలిస్టు యూనియన్ స్థాపించేట్టుంటే

లీగ్ సభ్యుడు రాజ్యాంగసభలో పాల్గొంటాడట

లక్నో, ఏప్రియల్ 16

ముస్లింలీగు నాయకుడు మౌలానా హజరత్ మొహానీ యు. పి. శాసనసభలో ఇలా అన్నారు :

"ఇండియాలో సోషలిస్టు రిపబ్లిక్కుల యూనియన్ స్థాపించేందుకు కాంగ్రెస్ ఇష్టపడితే, లీగు ఆజ్ఞను ధిక్కరించి రాజ్యాంగసభలో పాల్గొంటాను. ఈ సంగతిని మా పార్టీకి తెలియజేశాను."

భారతకమ్యూనిస్టుపార్టీ ఆఫీసుపై బొంబాయి పోలీసుదాడి - అరెస్టులు

బొంబాయి, ఏప్రియల్ 16

నిన్న సాయంకాలం బొంబాయి సి. ఐ. డి. పోలీసులు భారతకమ్యూనిస్టుపార్టీ ఆఫీసుపై దాడిచేసి డాక్టరు అధికారి, పీపుల్సుఏజ్ పత్రికాసంపాదకులు ఎమ్. బి. రావులను అరెస్టుచేసి బెయిలుపై వదిలారు. వారికేసు మే 16 కు వాయిదావేశారు.

యు. పి. పోలీసుశాఖ డిసెంబరులో క్రిందిపుద్యోగులకు పంపిన రహస్య సర్క్యులరును బయటపెట్టినందుకు యీ దాడులు, అరెస్టులు జరిగాయి.

మతకల్లోలాలు దేశానికి తలవంపులు తెస్తున్నవి

అరాచకచర్యలు మానండి హింసను రెచ్చగొట్టకండి

గాంధీజీ, జనాబ్ జిన్నాల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

గాంధీజీ జనాబ్ జిన్నాగారలు వైస్రాయి ప్రార్థనను అనుసరించి ఈక్రింది సంయుక్త ప్రకటనను చేశారు :

"ఇటీవల జరుగుతున్న చట్టవిరుద్ధ చర్యలను, హింసాకార్యాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ చర్యలకు ఎవరు కారకులైనప్పటికీ, ఎవరు వీటికి గురిఅయినప్పటికీ వీనిమూలంగా భారతదేశ ఖ్యాతికి తలవంపు తేర్పడినవి, అమాయకప్రజలు వీనిమూలంగా మహాబాధ లనుభవించారు.

"రాజకీయ ఉద్దేశాలను సాధించడంకోసం బలప్రయోగం ఎన్నటికీ తగదని ఆ దౌర్జన్యాన్ని ఖండిస్తున్నాము. ఏ మతంమీద విశ్వాసం ఉన్నప్పటికి భారతదేశంలోని అన్ని మతాలవారిని ఈ హింస, అరాచకచర్యలలో పాల్గొనకండని కోరుతున్నాము ; అంతేకాక అలాంటివాటిని ప్రోత్సహించేరీతిగా ఉపన్యసించరాదని, వ్రాయరాదని కోరుతున్నాము."

ఈ ప్రకటనను వైస్రాయి కార్యాలయం వారు ప్రకటించారు. వైస్రాయికోరగా ఈ ప్రకటనలో గాంధీజీ జనాబ్ జిన్నాగారలు సంతకం చేశారనికూడ ఈ ప్రకటనలో తెలిపారు.

సంప్రతింపులకు ప్రాతిపదికేదో ప్రకటించాలి

కాంగ్రెస్‌కు లీగునాయకుని జవాబు

బొంబాయి, ఏప్రియల్ 15

ముస్లింలీగు వర్కింగుకమిటీ సభ్యుడొకాయన అ. ప్రె. విలేఖరికి ఇలా తెలియజేశారు :

"రాజకీయ పరిస్థితినిగూర్చి కలిసి ఆలోచించేందుకు కాంగ్రెస్ వర్కింగుకమిటీ లీగు ప్రతినిధులను పంపవలసిందని తీర్మానించింది. ఈ కాంగ్రెస్ ఆహ్వానానికి లీగు సమాధాన మివ్వలేదని నెహ్రూ ప్రకటించడం ఆశ్చర్యకరంగా ఉంది.


"పరస్పరం సంధి చేసుకోవాలని ముస్లింలీగు చాల ఆతురత చూపుతున్నది. భారత ముస్లింల బాధ్యతాయుత సంస్థ అయిన ముస్లింలీగొక్కటే ముస్లింల పక్షంగా సాధికారంగా మాట్లాడగలదు. అలాంటి లీగు నేడు ఏదో ఒక నిర్ణయానికి రావడం అవసరమని గ్రహించింది. మనదేశ భవిష్యత్తు గూర్చి అంతర్గతనిర్ణయం చేసుకోవాలని, కాంగ్రెసుతో తమకున్న విభేదాలను పరిష్కరించుకోవాలని లీగుకూడ ఆందోళన పడుతున్నది.

"పరిష్కారానికి లీగు ఆటంకంగా ఉండడం సరిగాదు. విభేదాలను తొలగించుకునేందుకు పూర్వం పెద్దపెత్తున ప్రయత్నాలు జరిగాయి. కాని సంయుక్త చర్చలకొక ప్రాతిపదిక లేకపోవడంవల్ల ఆ ప్రయత్నాలన్నీ దురదృష్టవశాత్తు విఫలమయిపోయాయి.


"కాబట్టి రెండుపార్టీలకు జరగనున్న సంప్రతింపులకు ప్రాతిపదికేమిటో స్పష్టంగా దృఢంగా కాంగ్రెస్ వర్కింగుకమిటీ ప్రకటించాలని ముస్లింలీగు కోరుతున్నది."

"సరిహద్దురాష్ట్రంలో చాలమంది పఠాన్లను కలుసుకొని మాట్లాడాను. ప్రజాతంత్రాన్ని నమ్ముతానని చెప్పే డాక్టర్ ఖాన్‌సాహెబ్ రాష్ట్రపరిస్థితిని గ్రహిస్తాడని ఆశిస్తున్నాను. అసెంబ్లీలో తనకు మెజారిటీ ఉంటుందన్నాడు. ఈ సంవత్సరంలో ప్రజల భావాలలో పెద్ద మార్పులు వచ్చినవి, కొత్త సమస్యలు ఏర్పడినవి.

"సరిహద్దురాష్ట్ర ప్రజలు ఖాన్‌సాహెబ్‌ను బలపరచడంలేదు. రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలు చూస్తే ఇది బోధపడుతుంది. నిజంగా ఆయనకు ప్రజాతంత్ర పద్ధతులమీద నమ్మకముంటే ఈ సవాలు నంగీకరించి కొత్త ఎన్నికలకు ఆయన సిద్ధపడాలి."



గాంధీజీ



జనాబ్ జిన్నా

బెంగాల్ మంత్రివర్గ పునర్నిర్మాణం

లీగు పార్లమెంటరీబోర్డు చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

ముస్లింలీగు కేంద్ర పార్లమెంటరీబోర్డు ఈరోజు సమావేశమయింది. బెంగాలు మంత్రివర్గాన్ని పునర్నిర్మించే విషయమై చర్చించి ఒక నిర్ణయానికి వచ్చారని తెలుస్తున్నది.

బీహారు, బెంగాలు లీగు నాయకులు లియాకతాలీఖాన్‌ను కలుసుకొని సంప్రతించారు.

పంజాబులో లీగు మంత్రివర్గం ఏర్పడాలట

సరిహద్దులో కాంగ్రెస్ మంత్రివర్గం పోవాలట

గజన్‌ఫరాలీఖాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రియల్ 16

తాత్కాలిక ప్రభుత్వ సభ్యుడు లీగు నాయకుడు గజన్‌ఫరాలీఖాన్ ఇలా ప్రకటించాడు.

"నేను పంజాబు, సరిహద్దు రాష్ట్రాలలో కొన్ని ప్రాంతాలలో పర్యటనచేసి వచ్చాను. పంజాబులో ఏవో కొన్ని చిన్న సంఘటనలు తప్పితే శాంతి ఏర్పడింది. 93 సెక్షన్ పోతేనే ఈ తగాదాలు పూర్తిగా పోతాయి. ఇంకా మంత్రివర్గం ఏర్పరచకుండా గవర్నర్ ఎందుకున్నాడో నాకు అర్థంకావడంలేదు. విచక్షణలేకుండా అరెస్టులు జరుగుతున్నట్లు కొందరు ఫిర్యాదులు చేశారు. శాంతి భద్రతలు నెలకొల్పేందుకు ఇలాంటివి నష్టం కలిపాయి.

బెంగాల్ ప్రభుత్వం మద్దతు నిస్తూంది

అస్సాం లీగ్ చర్యలపై విష్ణురాం మెధీ

గౌహతి, ఏప్రిల్ 13

అస్సాం రివెన్యూమంత్రి విష్ణురాం మెధీ ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ సాదుల్లా ప్రకటనను ఖండించారు :

"అస్సాం భూములనుండి వలసదారులను పంపివేయడాన్ని ఆర్థిక కారణాలను చూపి లీగు వ్యతిరేకించడంలేదు. రాజకీయంగా పాకిస్తాన్‌లో అస్సామును చేర్చేటందుకే వారు ఈ సమస్యను ఉపయోగించుకొంటున్నారు.

"ఈ ఉద్యమంలో బెంగాల్ ప్రభుత్వం వారికి పూర్తిగా సాయపడుతూంది. లీగ్ వారు అస్సాం సరిహద్దు వెలపల 3 శిబిరాలు నిర్మించి వేలకొలది వలసదారులను వానిలో వుంచారు. వారికి ఆహారం సరఫరా బెంగాల్ ప్రభుత్వం చేస్తూంది.

"అస్సాం ప్రభుత్వం 27 వేల బీఘాలనేల వలసదారులకు ప్రత్యేకించి సట్టులు చేసే గొడవే లేదని సాదుల్లా దంకిలు వేసుకొంటున్నారు. అవి ఒడంబడిక ప్రకారం రక్షణ యివ్వవలసివున్నవారికోసమే ప్రత్యేకింపబడ్డాయి, అందరికీ పంచిపెట్టబోవడంలేదు.

"ఆ ఒడంబడిక అస్సాం ప్రజలకు అన్యాయం కలిగిస్తూవున్నా, మాటకునిలబడి కాంగ్రెసు మంత్రివర్గం దానిని అమలు జరుపుతూంది.

"కల్లోలాలువస్తే తీవ్రమైన చర్యలు తీసుకొనిఅయినాసరే శాంతి నెలకొల్పతాం."

మౌలానా తయాబుల్లా ఖండన

అస్సాం కాంగ్రెసు అధ్యక్షులు మౌలానా తయాబుల్లా అదే సభలో ఉపన్యసిస్తూ ఇల్లా చెప్పారు :

"స్వతంత్రం రాబోయే సమయంలో దుష్టశక్తులన్నీ తలెత్తుతున్నాయి. విరోధకుల చర్యల నరికట్టడానికి ప్రజలంతా ఏకమై అస్సాం ప్రభుత్వాన్ని బలపరచాలి."

కొండజాతిసంఘం ప్రతినిధులు ఢిల్లీ వెళ్ళారు

అస్సాంకొండజాతులసంఘం ప్రతినిధులు నేటిసాయంకాలం (13 వ తేదీ) ఢిల్లీవెళ్లారు. రాబోయే రాజ్యాంగం మార్పులలో తమ కోరికలను వివరిస్తూ వారు పండిట్ నెహ్రూను, కృపలానీ, మొదలగు కాంగ్రెస్ నాయకులను కలుసుకొంటారు. ముస్లింలీగ్ నాయకుడు జిన్నానుకూడా కలుసుకొంటారు.

సంస్థానాధిపతులకు పెద్దభవిష్యత్తు ఉన్నదట!

అధికారమిచ్చినా సంస్థాన ప్రజలు పరిపాలించుకోలేరట!!

సర్దార్ పటేల్ విచిత్ర భాషితాలు

బరోడా, ఏప్రెల్ 16

ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో సర్దార్ పటేల్ ఇలా ఉపన్యసించాడు :

"సంస్థానాధిపతులు బరోడా ఆదర్శాన్ని గ్రహించి వెంటనే రాజ్యాంగ నిర్మాణసభలో చేరాలి. దారి చూపినందుకు బరోడా సంస్థానాధిపతిని అభినందిస్తున్నాను. రాజులూ ప్రజలూ కూడ తమ తమ స్థానాలను అర్థం చేసుకోవాలి. ఇప్పటికీ కొందరు ప్రత్యేకించి బ్రిటన్‌తో సంబంధ ముంచుకుంటామని, చక్రవర్తితో పవిత్ర సంధిపత్రాలు వ్రాసుకున్నామని చెబుతున్నందుకు విచారపడుతున్నాను. 1948 జూన్ నాటికి భారత ప్రజలు స్వతంత్రం కావాలని దైవం సంకల్పించాడు."

వెంటనే రాజ్యాంగ సభలో చేరమని కోరుతూ పటేల్ సంస్థానాధిపతుల కిలా అభయమిచ్చాడు :

కాంగ్రెస్ నరేంద్రులను తొలగించదట

"సంస్థానాధిపతులు కాంగ్రెస్‌కు భయపడనవసరంలేదు. వారి వంశాలనుగాని, వారి రాజ్యాల్నిగాని నిర్మూలించడం కాంగ్రెస్ ఉద్దేశంకాదు. ఇప్పుడే సంస్థానాల అధికారం అప్పగించినా సంస్థాన ప్రజామండలులు వెంటనే పాలన కొనసాగించలేవు. ప్రజలబాధలు తొలగించేందుకు ప్రజలూ, సంస్థానాధిపతులూ కలిసి పనిచేయాలి.

"స్వతంత్రభారతదేశంలో సంస్థానాధిపతులకు గొప్ప భవిష్యత్తున్నది. విదేశాలలో రాయబారులుగాను, భారత సేనలోను చేరి వారు దేశానికెంతో సేవచేయవచ్చును.

ఇక పోరాటం లేదట

"బరోడా ప్రజామండలివారు సంస్థాన అధికారంతో సహకారం చెయ్యాలని కోరుతున్నారు. 15 నెలలో ఇండియా స్వతంత్రమవుతుంది. బ్రిటన్ వెళ్ళిపోతానని ప్రకటించింది. కాబట్టి ఇక పోరాటంలేదు. స్వతంత్రాన్ని అనుభవించడానికి మనం సిద్ధపడాలి. బాధ్యతను గుర్తించి ప్రజలు నిర్మాణ కార్యక్రమాలను అమలుజరపాలి. పరస్పర హింసను మానుకోవాలి." (వార్త పూర్తిగారాలేదు.)

ఠాకూర్ చంద్రసింగ్ అరెస్టు

దొంగకేసులు పెట్టుటకు పోలీసుల ఎత్తు

లక్నో, ఏప్రియల్ 10

మార్చి 29 న షాహత్‌గంజ్ (బస్తీ) లో బస్తీ జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ జరిగింది. ఆ సమావేశం అనంతరం లక్నోకు వెడుతుండగా కామ్రేడ్ చంద్రసింగ్ ఘర్వాలీని రైలుస్టేషనులో పోలీసులు అరెస్టుచేశారు.

మీటింగుకు హాజరైన పోలీసులు 30 మందికి పైగా ప్రజానాయకులను అరెస్టుచేసి వారిని 107 వ సెక్షనుక్రింద నమస్లు పుచ్చుకొని విచారించారు. దొంగకేసులు బనాయిస్తున్నారు.

కాన్ఫరెన్సులో ప్రతినిధులమధ్య సి. ఐ. డి. లు పోలీసులు కూర్చొని వోటింగువేళ ఒక ప్రతినిధిగా కూర్చోమని అడిగినందుకు చాల మందికి కొట్టి దివాళ్లను చూపించారు.

కాన్ఫరెన్సు జరిగినతర్వాత కామ్రేడ్ చంద్రసింగును 145, 323 సెక్షనుక్రింద అరెస్టుచేశారు.

చిత్రం ఏమంటే ఇంతగా పోలీసుల అత్యాచారాలు సాగుతున్న యు. పి. లో కాంగ్రెసు మంత్రివర్గం అధికారంలో వుండటమే.

1930 సత్యాగ్రహం రోజులలో పెషావరులో సత్యాగ్రహులపై తుపాకులు కాల్చడానికి నిరాకరించినందుకై ఠాకూర్ చంద్రసింగ్ ఘర్వాలీకి మరణశిక్ష వేశారు. దేశం అంతా ఆందోళనచేయడంవలన మరణశిక్ష రద్దుచేసి యావజ్జీవశిక్షగా మార్చారు.

11 ఏండ్లశిక్ష అనుభవించినాక, 1941 లో నెహ్రూ, గాంధీజీలు ఆయనను 50 ఏళ్ళ వయస్సులో విడిపించగలిగారు. 1942 లో మరల ఆయన ఒకటిన్నర సంవత్సరాలు జైలు అనుభవించారు.

మరల 1947 లో కాంగ్రెసు ప్రభుత్వం చేతిలో ఆయన జైలుకు వెళ్ళవలసిరావడం విచారకరం.

Microfilmed from photocopy

ప్రజాశక్తి

1947 ఏప్రియల్ 17 : గురువారం

ధాన్యం ధరలు

ప్రభుత్వ కర్తవ్యం

బియ్యం ధరలు పెంచకుండానే ధాన్యానికి పుట్టివద్ద బస్తా 1కి రు 11 ల ధర కావాలని అద్వైజర్ల కాలంనుండీ రైతుసంఘాలు తీవ్రమైన ఆందోళన చేస్తున్నాయి.

రైతుల ఈ న్యాయమైన కోరికను అడ్వైజర్లతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వంకూడ తృణీకరించింది. అన్ని వస్తువుల ధరలు ఆకాశానికంటిన రోజులలో రైతుకు గిట్టుబాటయ్యే విధంగా ధాన్యం ధర నిర్ణయించబడాలనే విషయం ఎవరూ గమనించలేదు.

ప్రకాశం మంత్రివర్గం గత సంవత్సరం ఇచ్చిన బోనసు రైతులకు దక్కలేదు. తమ కష్ట ఫలితాన్ని దొంగవర్తకులు గద్దలాగ తన్నుకుపోతుంటే రైతులు గుడ్లప్పగించి చూస్తూ ఊరుకోవలసి వచ్చింది.

ఈ సంవత్సరం కొత్తపంటకు ధరలు నిర్ణయిస్తూ విడుదలకంటే ధాన్యం బస్తాకు 7 అణాలు ధర తగ్గించారు. బియ్యానికిమాత్రం మరుగు 13 నాలుగణాలు ధరపెంచారు. ఉత్పత్తి కొనుగోలు సంఘాలు స్థాపించబడిన చోట్ల యితరులు ధాన్యం కొనరాదని కాని...

శత్రువుల పొగడ్త - ప్రజాసేవకుల పరపర

సర్దార్ పటేల్ దోరణి స్వాతంత్ర్యానికి మార్గంకాదు.

ఏప్రిల్ 3 వ తేదీన అహమ్మదాబాద్‌లో ఉపన్యసించుచూ సర్దార్ వల్లభాయి పటేలు యిలా అన్నారు.

"ఇండియానుంచి 15 నెలల్లోగా తాము వైదొలగగలమని బ్రిటిషు ప్రభుత్వం ప్రకటించిందంటే, తప్పక ఈ ప్రకటనను బ్రిటన్ అమలు జరుపగలదని విశ్వాసమేర్పడింది. ఇందుమూలంగా భారతీయులపై అమిత బాధ్యతలు పడినవని" సర్దార్ అన్నారు.

"ప్రస్తుతం దేశంలో జరుగుతూన్న సంఘటనలు, మనకు స్వాతంత్ర్యం సిద్ధించినా దానిని నిలబెట్టుకొనలేమేమోనని అనుమానం కలిగిస్తున్నవి" అని సర్దార్ విచారపడ్డారు.

సర్దారుగారి పై మాటలలో రాజకీయజ్ఞత లేదు. 200 ఏండ్లనుంచి మనను దాసులుగా చేసి, దోచుకుంటున్న బ్రిటిషు సామ్రాజ్యవాదులయెడ వారికి పూర్తి విశ్వాసం ఏర్పడింది. రాజీబేరాలు సాగిస్తూ బ్రిటిషువాళ్ళు 15 నెలల్లో వైదొలగిపోతామనే మాటలలో ఆయనకు పూర్తినమ్మకం వచ్చింది. అందుకు సంతోషం వెల్లడించారు. ఒకవైపున:

అందుచేతనే బ్రిటిషు సామ్రాజ్యవాదులు తమ రాజీబేరాలద్వారా దేశంలో ఘాతకిలహాలు రెచ్చగొడుతున్నారనే సత్యాన్ని గ్రహించలేకపోతున్నారు. దీని ఫలితంగా...

"రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గాలకు వ్యతిరేకంగా ప్రజలు విపరీతమైన ప్రచారం సాగించిన పక్షంలో కాంగ్రెసు మంత్రివర్గాలు రద్దయి, గవర్నరు పరిపాలన ప్రారంభం కాగల ప్రమాదంగలదని" సర్దార్ ప్రజలను హెచ్చరించారు.

ఒకవైపున సర్దార్ స్వరాజ్యం వచ్చి వేసింది, అనుమానం లేదంటున్నారు. రెండో వైపున అన్నవస్త్రాలడుగుతున్న ప్రజలను, కాంగ్రెసు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రచారం చేశారని...

స్వాతంత్ర్యోద్యమాలను అణచివేయడానికి విఫల వన్నాహాలు చేస్తుంది.

అందుచేత "సార్వభౌమాధికారం ప్రజలకే వుండాలంటే" సర్దార్ పటేలు సంస్థానాధిపతులు సహకారాన్నికాదు కోరాలిసింది. వాళ్లు ఎప్పుడూ బ్రిటిషుప్రభుత్వ ఏజెంట్లే. సంస్థానాధీశుల నిరంకుశ పరిపాలనను కూలదోయడానికి పోరాడుతున్న ప్రజాశక్తులను బలపరచాలి. కాని ఆపని సర్దార్ చేయడం లేదు...

ఆదేవిధంగా హెచ్చరించాడు. బ్రిటిషు పెట్టుబడికి, వర్తకానికి భవిష్యత్తులో ఎక్కువ అవకాశం వుంటుందని అట్లీ హామీ యిచ్చాడు.

ఆదేవిధంగా సర్దార్ పటేలు గుజరాతీ పెట్టుబడిదారులకు రాబోయే 50 యేండ్లలో భారతదేశమంతటిలోనూ వ్యాపారం చేసికోడానికి పూర్తిగా అవకాశాలుంటాయని హామీ యిస్తున్నారు. ఈ మాటల్లోనే వుంది. పటేలు రాజకీయాలన్నిటికీ కీలకం.

పెట్టుబడిదారుల పంథా

సర్దార్ పటేలు భారత పెట్టుబడిదారీ వర్గానికి, ప్రధానంగాగుజరాతీ పెట్టుబడి దారులకూ ప్రతినిధి. యుద్ధకాలంలో ప్రజలు కరువుకాటకాలతో మాడిపోతుంటే పెట్టుబడి దారీ వర్గం అధికలాభాలద్వారా కోట్లు గడించింది. ఈ డబ్బుతో వని శ్రమ లు స్థాపించి ప్రజలను దోచుకొని మరింత...

దేశభక్తుల, ప్రజల కర్తవ్యం

...

అర్థం చేసుకుంటే వల్లభాయి రాజకీయాలన్నిటినీ అర్థం చేసుకోగలుగుతాము.

ఫిబ్రవరి 20 వ తేదీ ప్రకటనలో బ్రిటిషు ప్రధానిమేటర్ అట్లీ బ్రిటిషుపెట్టుబడిదారులను...

బెంగాలీ వగైరా వివిధజాతుల ప్రజారాజ్యాలుండాలి. ఈ ఆశయాలతో అంతిమపోరాటాన్ని ప్రారంభించాలి. అదొకటే భారత స్వాతంత్ర్యానికి మార్గం.

జమీందారీల రద్దు చట్టం 6 నెలల వరకు వాయిదా

వెంటనే చట్టంచేయడానికి చిక్కులున్నాయని రైతుప్రతినిధులకురివిన్యూమంత్రిసమాధానం

మద్రాస్, ఏప్రిల్ 13

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రతినిధులు శ్రీ వై.వి. కృష్ణారావు, రామినేని పిచ్చయ్య, కింరంనేని వెంకట సుబ్బయ్యగార్లు నిన్న సాయంకాలం మద్రాసు రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారితో జమీందారీల రద్దునుగురించి, శిస్తు విధానాన్ని గురించి, ...

లలో వున్న కవులుదార్లకు ఆ యా భూములలో శాశ్వత హక్కులు కలుగజేయాలి.

ఇతర జీవనోపాధిలేని పైభూస్వాములు స్వంతంగా సాగుచేయదలస్తే 60 ఎకరాలలోపు పల్లంభూమిని వుంచుకొనే హక్కును కలిగించాలి. లేదా అంతమేరకు పరిహారమైనా యివ్వాలి.

సంస్థానాధీశులతో సహకారం

...

(Absentee Land Lords)

(మిగతా 3 వ పేజీలో)

పోలీసు బైనెట్లకు బలియైన వీరనారి వియ్యమ్మకు మాజోహార్లు

జిల్లా మహిళాసంఘ అధ్యక్షురాలి ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 16

కృష్ణాజిల్లా మహిళా సంఘాధ్యక్షురాలు శ్రీ మానికొండ సూర్యావతిగారు యీ దిగువ ప్రకటన చేస్తున్నారు:

ఒకవైపు జాతీయవారం జరుపుకుంటున్నాం, జలియన్‌వాలాబాగ్ హత్యల్ని గుర్తించి అనాడు డయ్యర్ సేనాని గావించిన ఘాతుకకృత్యాన్ని గురించి ఆక్రోశాన్ని వెళ్ళగక్కుతున్నాం. అనాడు బ్రిటిష్ ప్రభుత్వ తుపాకిగుండ్లకు గురియైనవీరుల్ని సంస్మరిస్తున్నాం. అచిరస్మరణీయమైనరోజే యీరోజు. ఏప్రిల్ 13 వ తేదీ, ఇదే రోజున అనాడు బ్రిటిష్ ప్రభుత్వ హత్యాకాండకు గురి అయిన కాంగ్రెస్ సంస్థకు చెందిన మంత్రివర్గం పరిపాలనలో వుండగనే దివి తాలూకా గాజుల్లంక గ్రామంనుండి హృదయవిదారకమైన వార్తలు వచ్చేయి. పోలీసు కాల్పులకు గురియై ఒక స్త్రీ, ముగ్గురు పురుషులు మరణించడం, మరొక పలుగురు మరణించడానికి సిద్ధంగా వున్నారని తెలుస్తోంది. ఇది ఆ సంస్థకు మాయని మచ్చ. తీరని కళంకం. సిగ్గుతో తలవంచవలసిన విషయం.

...తమ పరమాశయమని చెప్పే కాంగ్రెసు హయాములోనే యీ దారుణ హత్యాకాండ జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం జమీందారీ విధానం రద్దుచేస్తామంటూ ఆచరణలో దానికి వ్యతిరేకంగా పోరాడుచున్న రైతులపై కాల్చారు. ఈ దాడి ఇంతటితో ఆగదు. కూలీ రైతు విప్లవోద్యమాలను అణచాలని చూసే సామ్రాజ్యవాదుల ప్లానులో భాగమే ఇది. దివి తాలూకా అంతటా యీ దాడులు ప్రారంభించబడి కూలీ రైతులను అరెస్టు చేయుచున్నారు. దివిసీమలో విశ్వనాథపల్లిల్లో దాడిచేసి యే పార్టీతో సంబంధంలేని యొక బదిసంతులని కొట్టి, ఒట్టి అరెస్టుచేశారు. యీ నిర్బంధ విధానమునకు వ్యతిరేకముగ జిల్లాలోని కూలీ రైతులు యీ నెల 20 వ తేదీనసభలు, సమావేశాలద్వారా ఈహత్యలు ఖండించి ఆందోళన చేయాలి. ప్రభుత్వం వెంటనే కలుగ చేసుకొని కూలీ రైతులకు న్యాయం కలుగ జేయవలసినదిగా కోరుచున్నాను.

జమీందార్ల దురాక్రమణ అరికట్టాలి

బెజవాడతాలూకా రైతుసంఘ అధ్యక్షుని ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 14

...

జమీందార్లకు ఉపయోగపడుతూ రైతుల ప్రాణాలుతీయడంజరిగింది. కాంగ్రెస్ మంత్రివర్గం జమీందారీ దురాక్రమణ అరికట్టి కాల్పులకు కారకులైన వారిని శిక్షించాలి. అన్ని పార్టీలతో కూడిన అనధికార విచారణ సంఘాన్ని నియమించాలి. చనిపోయిన, నష్టపడ్డ కుటుంబాలకు పరిహారమివ్వాలి.

రైతుసోదరులారా! ఇట్టిదురంతాలు అన్ని ఎస్టేట్లలోను రోజురోజుకు మితిమీరిపోవుచున్నవి. కాన వీటిని మనమంతా సంఘటితమై ఎదుర్కోవాలి. పార్టీభేదాలు మరచి రైతులంతా ఐక్యమై జమీందారీ దురాక్రమణ నరికట్టి మనహక్కుల నిలబెట్టుకోడానికి ముందుకురావాలి.

...కార విచారణ జరిపించాలి. ఈ దారుణ హత్యకు కారకులైన పోలీసు ఉద్యోగులపై వెంటనే చర్యతీసుకోవాలి.

కాల్పులకు గురియైన రైతుకుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి. లంక రైతుల న్యాయమైన హక్కులను రక్షించడానికి అన్ని పార్టీలవారు కాంగ్రెస్ మంత్రివర్గంపై ఈ దారుణ హత్యాకాండను అపుటకై ఒత్తిడి తేవాలి. వెంటనే ఆగ్రామాలనుండి పోలీసులను తొలగించేలా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కూలీలు, రైతులు కలసి ఈహత్యలఖండించాలి

జిల్లా వ్యవసాయకూలీ అధ్యక్షుని ఖండన

బెజవాడ, ఏప్రిల్ 15

కృష్ణాజిల్లా వ్యవసాయకూలీసంఘ అధ్యక్షులు జి. దాసయ్యగారిలా ప్రకటిస్తున్నారు:

గాజుల్లంకిరైతులపై పోలీసులు తుపాకులు కాల్చారు. అందువల్ల నిరాయుధులైన స్త్రీ, పురుషులు చనిపోయారు. ఇది ఎంత దారుణమో చూడండి. రైతుకూలీ ప్రజారాజ్యస్థా...

గేదెలు, పడ్డలు, దూడలు తప్పిపోయినవి

వివరాలు:- చెదరుకొమ్ములుగల బోడి గేదె, కొరకొమ్ములుగల నల్లగేదె, ఎర్రపడ్డ, బోడికొమ్ములుగల మరొకఎర్రపడ్డ, రెండు నల్లమావిలు తప్పిపోయినవి. తెలిసినవారు ఈ క్రిందివారికి తెలియజేయవలయును.

మొవ్వా చినపేరమయ్య,
తివ్వనగుంట, తేలప్రోలు (పోస్టు) కృష్ణాజిల్లా.

ధాన్యం పంపకం ప్రభుత్వమే చెయ్యాలి

గుంటూరు, ఏప్రిల్ 14

ఏప్రిల్ 10 వ తేదీన గుంటూరు జిల్లా ముస్లింలీగ్ కార్యవర్గ సభ యం. వి. సలాం సాహెబ్ యం. యల్. ఏ. గారి అధ్యక్షతను జరిగింది.

జిల్లాలో రేషనింగు సక్రమంగా అమలు జరగడంలేదనీ, పల్లెటూళ్ళ డిపోలలో గింజలు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు గనుక ప్రభుత్వం వెంటనే ప్రజలకు ధాన్యం అందించాలని తీర్మానించారు. ఆహారకమిటీలు స్వార్థపరులతోనిండి ప్రజలకు నిష్ప్రయోజనంగా ఉన్నందున వాటిని రద్దుచేయాలనీ, కొత్త సహకారసంఘాలను...

కనుపూరు ఫిర్కా కూలీ ప్రతినిధుల సభ

...

లను విడుదలచేయాలనీ, బంజరు భూములను బీదరైతులకు వ్యవసాయకూలీలకు సాగుకు యివ్వాలనీ, వ్యవసాయకూలీలకు రోజుకు కనీసం 1-0-0 కూలీ యివ్వాలనీ తీర్మానించారు.

వినుకొండ తాలూకాలో క్షామం

బియ్యం లేక ఉపాధ్యాయుల ఉపవాసాలు

వినుకొండ ఏప్రియల్ 14

వినుకొండ పట్టణ ఆహారకమిటీ సభ్యులు శ్రీ చీమకుర్తి వెంకయ్యగారిలా వ్రాస్తున్నారు:

వినుకొండ టవునులో వారం దినములనుండి రేషన్ డిపోలలో బియ్యంలేనందున ప్రజలు చెప్పరాని బాధలు పొందుచున్నారు.

...చెప్పుచున్నారట. ఈగ్రామంలో ఎలిమెంటరీ స్కూలు టీచర్లు 10 మంది వున్నారు. వీరంతా ఇతర ... చెందినవారు. బియ్యంలేని ... వారు. ...

ముప్పాళ్ళ టీచర్ల కష్టాలు

...

లేదు, ముప్పాళ్ళగ్రామంలో బియ్యపుడిపోలు రెండూ మూతపడివున్నాయి. నిల్వవున్న ధాన్యం పోలీసుస్టేషన్లకు మాత్రం తప్ప గ్రామాలకు యిచ్చుటకు స్టాకులేదని వినుకొండ అధికారులు డీలర్లకు సమాధానం...

ఉపాధ్యాయులేగాక యితరులు కూడ బియ్యందొరక్క ఏమ్మటుంటున్నారు. మరకొన్నాళ్ళు యిలాగేవుంటే బెంగాలులోలాగ ఆకలిబాధతో మరణించవలసి వస్తుందని ప్రజలు భయపడుతున్నారు.

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ మహాసభ

ఏప్రిల్ 19, 20 గుంటూరులో

ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ మహాసభ ఏప్రిల్ 19, 20 తేదీలలో గుంటూరులో శ్రీ యేలా దండయ్యగారి హాలులో జరుగుతుంది. శ్రీ బుద్ధిరాజు రామచంద్రరావుగారు యం. ఏ. యల్. టి. అధ్యక్షత వహిస్తారు.

గాదిచర్లహరిసర్వోత్తమరావు, ని రాముణ్ణి (మద్రాసురాష్ట్ర ఎలిమెంటరీస్కూల్ టీచర్సు కార్యదర్శిగార్లు) ఉపన్యసిస్తారు.

నను భవించి యీమధ్యనే విడుదలైన మహా సిద్ధ చిటగాంగ్ విప్లవవీరుడు అంబికా చక్రవర్తి, ఇండొనీషియా ప్రతినిధులూ 19 వ తేదీ రాత్రి ఉపన్యసిస్తారు.

మహాసభ ఆహ్వానసంఘం యీ క్రింది ప్రకటన చేస్తోంది:

"మహాసభకు వచ్చేవారందరికీ భోజన సదుపాయాలు చేయలేము. ఆటల పోటీలలోను, ...

కార్యక్రమం

...

20 వ తేదీ వుదయం 7 గంటలనుండి ఊరేగింపు

మధ్యాహ్నం 2 గంటలకు తీర్మానాలపై చర్చలు

సాయంత్రం బహిరంగసభ

...రాత్రికి చేరుకోవాలి. మిగిలిన ఆటలపోటీలలోనూ, వ్యాయామ పోటీలలోనూ పాల్గొనువారు 17 వ తేదీ ఉదయానికి చేరుకోవాలి. పచ్చలతాడిపర్రు పొన్నూరుకు 3 మైళ్ళలో గుంటూరు – పొన్నూరు రోడ్డుపై వుంది నన్నపురవ్వాయి. జిల్లాయువకులూ, ప్రజలూ మహాసభలో వేలాదిగా పాల్గొనాలని కోరుతున్నాము.

మహాసభానంతరం 20 వ తేదీని, గ్రామ యువజన సంఘాల ప్రతినిధుల సమావేశం జరుగుతుంది. ప్రతిగ్రామంనుండి ఒకొక్క ప్రతినిధి హాజరు కావాలి."

గుంటూరు జిల్లా యువజన మహాసభ

అంబికా చక్రవర్తి, ఇండొనీషియా ప్రతినిధులు 19 వ తేదీ రాత్రి ఉపన్యసిస్తారు

పచ్చలతాడిపర్రు ఏప్రిల్ 14

గుంటూరు జిల్లా యువజన మహాసభకు, చాలా చురుకుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పందిళ్ళ నిర్మాణం ప్రారంభించబడింది. ప్రజలు విరివిగా విరాళాలు యిస్తున్నారు. మామిళ్ళపల్లి రైతుకూలీలు 6 బస్తాల వంకాయలు, 1 బస్తా బీరకాయలు, మహాసభకు కావలసిన గోంగూర యిస్తామని వాగ్దానం చేశారు.

సుమారు 20 వేలమంది ప్రజలు మహాసభలో పాల్గొంటారని అంచనావేయబడుతూంది. 28 సంవత్సరాలు జైలు శిక్ష...

ఇండొనీషియా ప్రతినిధుల రాక

19న గుంటూరులో ఉపన్యాసాలు

గుంటూరు, ఏప్రియల్ 14

అఖిల ఆసియా మహాసభకు వచ్చిన ఇండొనేషియా యువప్రతినిధులు, 18-4-47 తేదీన గుంటూరు వస్తున్నారు. కాంగ్రెస్-లీగు - కమ్యూనిస్టుపార్టీ - కార్మికసంఘాల తరఫున బ్రహ్మాండమయిన స్వాగతం ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 18 వ తేదీ సాయంత్రం 6 గంటలకు స్వరాజ్య మైదాన్‌లో ప్రతినిధులు ఉపన్యసించుతారు.

జమీందారీల రద్దుచట్టం

(2 వ పేజీ తరువాయి)

అయితే యీ పన్నురేటు తక్కువ భూమిలో వేసినవారిమీద స్వల్పంగాను, ఎక్కువభూమి వేసినవారిమీద ఎక్కువగాను వుండాలి.

పై సూచనంపై సమగ్రమైన శాసనం తెచ్చే లోపల భూస్వాములు కవులుదార్లను భూములనుండి వెళ్ళగొట్టడాన్ని నిషేధించాలి. మక్తారేటు పంటలో 1/3 వ వంతుగాని, భూమిశిస్తుకు రెట్టింపుగాని ఏదితక్కువైతే దానిని నిర్ణయించాలి.

లోగడ ప్రకాశం మంత్రివర్గ కాలములో ప్రకటించబడ్డ ఎస్టేటు ల్యాండు రెవిన్యూబిల్లు వల్ల జమీన్ రైతులకు పెనుపెంటనే కలిగే లాభం ఏమీ లేదని, అందుచేత వెంటనే రైతుకు లాభించేవిధంగా బిల్లు తీసుకురావాలని తాము ఆలోచిస్తున్నట్లుగా చెప్పారు...

...వార్టుకు స్వాధీనంచేసి అటువెంటలోపల జమీందారీలను తప్పక రద్దుచేస్తామని మంత్రిగారు చెప్పారు.

అనంతపురంజిల్లా రైతుప్రతినిధులసభ

అనంతపురంజిల్లా రైతుసంఘప్రతినిధుల సర్వసభ్య సమావేశం ఏప్రియల్ 20 వ తేదీ ఉదయం 8 గంటలకు జిల్లారైతుసంఘ ఆఫీసులో జరుగుతుంది.

ప్రకటన

బెజవాడ పట్టణములో హరిజనుల కావురముండు ప్రదేశములో ప్రత్యేకముగా హరిజనులు రెండు బట్టలు షాపులు పెట్టుకొనుటకు లైసెన్సు కాదలచినది. గనుక అందుకు లైసెన్సు యివ్వదలచినగాని బెజవాడ కాపురస్థులైన హరిజనులు తమ అర్జీ వగైరా వివరములతో నాకు 24-4-1947 తేదీ లోపల దరఖాస్తులు పంపవలయును.

బెజవాడ 14-4-47 } సి. రాజగోపాలాచార్యులు, బి. ఏ. బి. ఎల్.
ప్రెసిడెంటు, రేషనింగు అడ్వైజరీ కమిటీ.

భారత ప్రజలపై సోవియట్ సానుభూతి

సోవియట్ ప్రతినిధుల వివరణ

బొంబాయి, ఏప్రిల్ 16

అఖిలాశియా మహాసభకు వచ్చిన సోవియట్ ప్రతినిధులు విలేఖరుల సభలో మాట్లాడారు. ప్రతినిధినాయకుడు ప్రొఫెసర్ జుకొవ్ ఇలా అన్నారు:

"మాకు భారతీయులిచ్చిన స్వాగతానికి, భారత ప్రజలు సోవియట్ రష్యాపై చూపుతున్న అపారప్రేమ మమ్మల్ని అనందపరిచింది.

"మేము పోరాటం సాగించే స్వాతంత్ర్యం సాధించుకున్నాము. కాబట్టే భారత ప్రజలన్నా, ఆశియా ప్రజలన్నా, మాకు సంపూర్ణ సానుభూతి ఉన్నది. ప్రాచీన కాలంనుంచీ చరిత్రలోను, చరిత్రలోను రష్యాకూ, భారత దేశానికి మధ్య సంబంధ బాంధవ్యాలున్నాయి. భవిష్యత్తులో అవి అభివృద్ధిచెందుతాయని ఆశిస్తున్నాము.

"పండిత నెహ్రూ ఏలంగా గొప్ప నాయకుడు. ఆయనవైదుష్యపాహపాలకు,పాండిత్య ప్రాతిభాలకు మమ్ము ఆకర్షించాయి."

స్వతంత్ర సమానతలే మా ఆశయం

ప్రఖ్యాత వైజ్ఞానికుడు జాకోవ్ ఇలా అన్నారు: "మేము భారతదేశ సంఘటనలను పరిశీలిస్తున్నాము. సోవియట్ యూనియను ప్రధాన ఆశయం స్వతంత్రం సమానతలను సాధించడమే. ఆ ప్రాతిపదికపై ఆశియాపైనా ముఖ్యంగా మాకు పొరుగున వున్న భారతదేశంపైనా మాకెంతో సానుభూతి, ఆదరం ఉన్నది."

తర్వాత కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ సోవియట్ లో పత్రికలు ప్రజలకుచెందినవనీయూ, సంపూర్ణ స్వేచ్ఛ పత్రికలకున్నదనీ, వారన్నారు. నిర్మాణాత్మకంగా ఏవిధానాన్నిగాని ఆర్థిక జీవితాన్ని అభివృద్ధిచేసే దృష్టితో విమర్శించడానికి అక్కడ వీలున్నదన్నారు. ఏన్న రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వీరికి సన్మానం ఇచ్చింది.

సోవియటు - బ్రిటన్ వర్తకాభివృద్ధికి సంప్రతింపులు

లండన్, ఏప్రిల్ 15

బ్రిటన్-సోవియటు దేశాల మధ్య వర్తకాన్ని పెంపొందించడం గురించి ఆలోచించడానికి బ్రిటిష్ విదేశ వ్యాపారశాఖ మంత్రి హెరాల్డు విల్సన్ 18 వ తేదీని మాస్కో వెళ్లాడని కామన్సుసభలో ప్రకటన జరిగింది.

మార్చి 24 న బెవిన్ స్టాలిన్ ను కలుసుకున్నప్పుడు, ఈ సంప్రతింపుల అవశ్యకతను తెలిపాడట.

నైజాముకు బీరారిస్తే ప్రజలంగీకరించరు

ఐక్య మహారాష్ట్ర సభ తీర్మానం

బెల్గాం, ఏప్రిల్ 15

అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శంకరరావుదేవ్ అధ్యక్షత క్రింద రెండు రోజులుగా జరిగిన ఐక్యమహారాష్ట్ర సభ నిన్నటి సాయంకాలం ముగిసింది. సభలో బీరార్ భవిష్యత్తును గురించి ఈ విధంగా తీర్మానించారు:

"బీరార్ కావాలంటూ నైజాం ప్రభుత్వం చేస్తూన్న ప్రయత్నాలు రాజ్యాంగసభ కార్యక్రమానికే భంగకరాలు. బీరార్ ప్రతినిధులు రాజ్యాంగసభలో పాల్గొంటున్నారు. బీరార్ భారత యూనియన్ లో వుండవలసిందే. దానిపై బలవంతంగా నైజాం అధికారాన్ని రుద్దితే ప్రజలు ప్రతిఘటిస్తారు.

"నైజాంప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వం కలిసి సంధిచేసుకొని బీరార్ ను నైజాముకు వొప్పచెప్పాలనుకుంటే ప్రజలు అంగీకరించరు. అటువంటిసంధి భారతయూనియను యొక్క స్వాతంత్ర్యానికి ప్రతిబంధకంగా తయారు కాగలదు."

మరొక తీర్మానంలో భాషాప్రయుక్తరాష్ట్ర విభజనకు బొంబాయి శాసనసభ చేసిన తీర్మానాన్ని హర్షించారు. ఫిబ్రవరి 20 నాటి బ్రిటిష్ ప్రకటన ప్రకారం అధికారం భాషాప్రయుక్త రాష్ట్రప్రభుత్వాలకే వొప్పచెప్పబడే టట్లు ఏర్పాట్లు చేయవలసిందని రాజ్యాంగసభను కోరారు.

ఉత్పత్తి-కొనుగోలుదార్ల సహకారసంఘాల భావి

మద్రాసు ప్రభుత్వప్రకటన

మద్రాస్, ఏప్రిలు 15

మద్రాసుప్రభుత్వం ప్రకటన ఇలా తెలుపుతూంది:

"ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకార సంఘాలు చేస్తూన్నపనీ, వాని అవసరాన్నీ ప్రభుత్వం ఆలోచించి వానిభావిని నిర్ణయించబోతూండన్నవార్త పత్రికలలో పడినాక మలబారుజిల్లాలో సంచలనం కలిగిందని తెలుస్తూంది. మలబారుకు సంబంధించినంతవరకు మార్పులేమీ వుండవు. క్రొత్తగా సంఘాలు స్థాపించిన తూర్పు, పడమర గోదావరిజిల్లాల, కృష్ణా, గుంటూరు జిల్లాల సంఘాలనుగూర్చి మాత్రమే ఆలోచన జరుగుతూంది.

కలకత్తా ట్రాంవే సమ్మె పరిష్కారం కుదిరింది

శ్రీ మృణాలకాంతిబోస్ ప్రకటన

అరెస్టయిన వారిని వదలి, విచారణకర్త తీర్పు పూర్తిగా అమలు జరపడానికి ప్రభుత్వం అంగీకారం

కలకత్తా, ఏప్రిల్ 15

నేటికి 82 రోజులుగా సాగుతూన్న కలకత్తా ట్రాంవే కార్మికుల సమ్మెలో పరిష్కారం కుదిరిందని బెంగాల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మృణాలకాంతిబోస్ ఈ విధంగా ప్రకటించారు.

"ట్రాంవే యజమానులకు, కార్మికులకు వున్నతగాయిదాలో పరిష్కారం కుదిరింది. పరిష్కారపత్రం మీద ప్రభుత్వంతరపున లేబర్ కమీషనరు, ట్రాంవేకంపెనీతరపున కంపెనీ ఏజంటు, కార్మికుల తరపున బెంగాల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు సంతకములు పెట్టారు. దీనిని కార్మికులు అంగీకరించడం ఒక్కటే మిగిలింది. త్వరలో సమ్మె ముగియగలదు.

"కార్మికులఐక్యతను విచ్ఛిన్నపరచడానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. కార్మికులు అద్భుతవిజయం సాధించారు."

క్రిందటివారం ప్రభుత్వం, కంపెనీ, కార్మిక ప్రతినిధులమధ్య సంభాషణలు ప్రారంభమైనాయి. జైలులోవున్న నాయకులతో సంప్రదించడానికి కార్మికప్రతినిధి మృణాలకాంతిబోస్ కు సౌకర్యాలు కలిగించబడినాయి. ఫలితంగా సమాధానం కుదిరింది.

షరతులపై మూడుపార్టీలవారూ సంతకం చేశారు.

ఈ తగాయిదాను విచారించి తీర్పు చెప్పడానికి (వర్కుమన్సు కంపెన్సేషన్ కమీషనర్) ఎస్. ఎన్. గుహారాయ్ ఐ. సి. ఎస్. ను నియమించారు.

తగాయిదాలోని సమస్యలన్నిటినీ, సమ్మె కాలంలో జీతం, కరువుభత్యం మొదలగునవి ఇవ్వడం సమస్యనూ విచారణకర్తముందు పెట్టాలి.

ఆయన తీర్పును అంతమూ అమలు జరపాలి.

వెంటనే సమ్మెను ఉపసంహరించుకోవాలి.

సమ్మె సందర్భంలో అరెస్టు చేసినవారిని విడిచిపెట్టాలి. కేసులు ఎత్తివేసుకోవాలి. వారంట్లు రద్దుచేసుకోవాలి.

అసలు జీతం 30 రూపాయలు లోపుగల వారందరికీ తాత్కాలికంగా,విచారణకర్తతీర్పు అమలు జరిగేవరకూ నెలకు రు 7-8-0 లు హెచ్చు ఇవ్వాలి.

ఈ సమ్మెలో 8 వేలమంది కార్మికులు పాల్గొన్నారు. యూనియన్ కంపెనీ యజమానులకు వ్యతిరేకంగా కలకత్తా పౌరులు కార్మికులను పూర్తిగా బలపరిచారు.

డేరా ఇస్మాయిల్ ఖాన్ పట్టణంలో అగ్నిజ్వాల

పరిస్థితి ప్రమాదకరమని ప్రభుత్వ ప్రకటన

పెషావరు, ఏప్రియల్ 16

ఇవ్వాళ డేరా ఇస్మాయిల్ ఖాన్ పట్టణంలో అనేకచోట్ల భవనాలు తగులబడుతున్నాయి. ఎక్కడచూచినా నగరమంతా అగ్నిజ్వాలలు లేంచేగుతున్నాయి.

మతకలహాలనుగురించి ప్రభుత్వం ప్రకటిస్తూ పరిస్థితి చాల ప్రమాదంగా ఉందని తెలియజేసింది.

ఉంతవరకు 6 శవాలను ఆసుపత్రికి చేరవేసినట్లు తెలుస్తూ ఉంది ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. ఒక సినిమాహాలు, టౌను హాలు, కాలేజీ, ఒక దేవాలయం తగులబడిపోయాయి.

ఐదువందలమంది ఉన్నవిన్నని బలగాలు,పోలీసులకు సాయపడటానికి అదనంగా మిలటరీ పంపబడింది.

లీగర్లు కోర్టులు తగలబెట్టారు

ఇవ్వాళ ఉదయం ముస్లింలీగు కార్యకర్తలు ఒక ఊరేగింపు ప్రారంభించి, అనేక భాగాలగుండా నగరానికి వచ్చి వుంటుపెట్టింది. ఊరేగింపులో ఒకభాగం కోర్టుల, పోస్టాఫీసుపైనుకెళ్ళి ఆ భవనాలను చాల ధ్వంసం చేశారు. ఊరేగింపులో మరొకభాగం నగరంలోకి వెళ్ళి కొన్ని దుకాణాలకు, కాపురముండే ఇళ్లకు అనేక ప్రాంతాలలో నిప్పంటించారు.

అమృతసర్ పరిస్థితి

అమృతసర్, ఏప్రిల్ 16

ఇవ్వాళ అమృతసర్ లో బాంబు వేయడం వలన ఒకతను చనిపోయాడు. మరొకతను గాయపడ్డాడు. ఒకచోట మందుగుండు కొన్ని పేలి ప్రజ్వరిల్లింది. ఎవరికీ ప్రమాదం జరుగలేదు. నగరంలో కొన్ని ప్రాంతాలలో 24 గంటలూ కర్ఫ్యూ ఉత్తరువు అమలులో ఉంది.

పోలీసులు కత్తులూ, బల్లేములతో పోదావేసి తిరుగుతున్న అరెస్టుచేశారు. ఇప్పటివరకు యీ సందర్భంలో 360 మందిని అరెస్టుచేశారు.

హత్యాప్రయత్నంపేర జాతీయపక్షపై దాడి

శ్రీనగర్, ఏప్రియల్ 15

ప్రేమనాధ్ బజాజ్ పై చీకటిలో ఎవరో తుపాకికాల్చారన్న సాకుగాతీసుకొని కాశ్మీర్ ప్రభుత్వం కాశ్మీర్ జాతీయ మహాసభపై దాడి ప్రారంభించింది. అనుమానం వుండనే పేరున అనేక ప్రదేశాలు సోదాలు చేశారు. 15 మంది జాతీయ మహాసభ వర్కర్లను అరెస్టుచేసి వీరందరిపై పోలీసు కస్టడీలో పెట్టారు. జాతీయ మహాసభ పత్రిక "ఖిద్మత్" యొక్క ఆక్టింగ్ సంపాదకుడు మహమ్మద్ కాస్మీపరిచా అరెస్టుచేశారు.

నౌఖలీలో పరిస్థితులు బాగుపడలేదు

బెంగాల్ ప్రధానికి సతీష్ దాసు గుప్త జవాబు

కలకత్తా, ఏప్రిల్ 16

బెంగాల్ కాంగ్రెసునాయకుడు సతీష్ చంద్రదాసు గుప్త యిలా పత్రికా ప్రకటన చేస్తున్నారు:

నేను యిప్పటివరకు నౌఖలీలో జరిగే సంఘటనల గురించి స్థానిక అధికారులకు ప్రధానమంత్రికి చెప్పటకప్పుడు తెలియజేయుచున్నాను. ఆ రిపోర్టుల కాపీలను గాంధీజీకి పంపుతున్నా. కాని ఇంతవరకు పత్రికలలో ప్రకటనలు చేయలేదు.

కాని మొన్న శనివారం ప్రధానమంత్రి నేను పత్రికలలో ప్రకటనలను చేస్తున్నానని అపార్థాలు కలిగించే స్టేటుమెంటు ఇచ్చారు. జిల్లాఅధికారుల దగ్గరనుండి యేమి రిపోర్టులు వచ్చినా — దోపిడీలూ, దౌర్జన్యాలు ఇంకా కొనసాగుతూనే వున్నాయి. వీటన్నిటినీ పత్రికలలోకెక్కించి హిందువులకు భయోత్పాతం కలిగించడం నా ఉద్దేశంకాదు.

కాని ప్రధాని నేను గాంధీజీకి, తనకు పంపించిన రిపోర్టులు, ఓటుకావని చెప్పుతున్నారు. నేను ప్రధానితో యీవిషయంలో చేరిస్తున్నాను.

ఫిబ్రవరి 14 వ తేదీనుంచి పోలీసు మూస రెండొందలకు 93 కేసులను గురించి రిపోర్టు పంపించాను. వాటివిషయంలో విచారణ జరగాలి. అక్టోబరు నెలలో రిపోర్టుచేయబడ్డ నేరస్థులను విచారణ చేయకుండా వదిలివేస్తున్నారు. వీటిని వెంటనే అరెస్టుచేయాలి.

బెంగాలులో మతసామరస్యకోపం పాటు పడేవారిలో చాలమంది మహాత్మాగాంధీ సహచరులు. వారు నా రిపోర్టులతో ఏకీభవిస్తున్నారు.

గాంధీజీ బీహారులో పనిచేయాలని విజంగా బెంగాలు ప్రధాని వాంఛిందితే ప్రభుత్వ ధోరణిమారాలి.

ప్రజాతంత్ర దేశాలకు ఆయుధాల అమ్మకం

అరికట్టాలని ట్రూమన్

వాషింగ్టన్, ఏప్రిల్ 15

మిత్రులుకానివే సాకుచూపి, ఏనాడు నచ్చని విదేశానికైనా ఆయుధాల అమ్మకాన్ని నిషేధించడానికి తగిన చర్యలను అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ తీసుకుంటున్నారు. శాసనవిధానపద్ధతులలో ఇందుకు తగిన మార్పులుచేస్తున్నామని ప్రకటించారు. అన్నిదేశాలను ఒకేలా చూడాలని ఈచట్టం ఆదేశిస్తుంది. ఇదేమీ బాగులేదని ట్రూమన్ అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది తగదట.

అభివృద్ధి నిరోధక పాసిస్టుప్రభుత్వాలను బాగా బలపరచి ప్రజాతంత్ర ప్రభుత్వాలపై దెబ్బతీయాలన్న ట్రూమన్ కార్యక్రమంలో ఇది మరొక అంశం మాత్రమే.

బూటకపు ఎన్నికలకు జర్మనీలో బ్రిటిష్ పన్నాగాలు

'న్యూటైమ్సు' ఖండన

మాస్కో, ఏప్రిల్ 13

జర్మనీలో, హిట్లరు రద్దుచేసిన రాష్ట్ర శాసన సభలను తిరిగి నెలకొల్పడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాని, బ్రిటన్, అమెరికాలు ఈ సభలను తమకు అనుకూలమయిన పద్ధతులలో నింపడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు ఈ దృష్టితోనే బ్రిటిషు అధికారులు, తమ అధీన మండలానికి ఎన్నికల చట్టాలను తయారుచేశారు. సుప్రసిద్ధ సోవియటు పత్రిక 'న్యూటైమ్సు' ఈ చట్టాలు ప్రజాతంత్ర విరుద్ధములని ఖండించింది.

"దామాషా ప్రాతినిధ్యం పద్ధతిపై ఎన్నికలు జరపాలని ప్రజాపక్షాలుకోరుతున్నాయి. ఈ కోరికను బ్రిటిష్ అధికారులు మొండిగా నిరాకరిస్తున్నారు. ఈ ప్రజాతంత్ర పద్ధతిని నిరసించిన తూర్పు యూరప్ దేశాల్లో ఏర్పడిన శాసనసభలను అడిపోస్తున్నవారు ఇలా వ్యతిరేకించడం ఆశ్చర్యంకాదు" అని 'న్యూటైమ్సు' విమర్శించింది.

జర్మనీ భవిష్యత్తు రాజ్యాంగ నిర్మాణ సమస్యను జర్మన్ ప్రజాభిప్రాయానికే వదిలిపెట్టాలని మొలొటావ్ చేసిన సూచనను బ్రిటన్, అమెరికా, ఫ్రెంచి విదేశాంగ మంత్రులు వ్యతిరేకించడం విచారకరంగా ఉందని కూడా ఈ పత్రిక అభిప్రాయపడింది.

రచయితలకు విజ్ఞప్తి

బాలసంఘాలకు పనికివచ్చే కథలు, పాటలు, వీరుల చరిత్రలు, అతిసులువుగా పిల్లలకు తెలియచెప్పగల శాస్త్రవిశేషాలను, చారిత్రిక విషయాలు మున్నగునవి పుస్తకరూపంలో ప్రచురింప నిశ్చయించాం. తమ రచనలద్వారా బాల సంఘటనోద్యమ నిర్మాణమునకు తోడ్పడగల రచయితలందరూ యీ క్రింది చిరునామాకు వారివారి రచనలు పంప ప్రార్థన.

సంపాదకుడు

ప్రజాశక్తి ప్రచురణలు బెజవాడ.

గవర్నర్ల సమావేశం

న్యూఢిల్లీ ఏప్రిల్ 16

వైస్రాయి ఏర్పాటు చేసిన గవర్నర్ల సభ ఈరోజు రెండవ సాగించింది. నేటి సభలో వైస్రాయి బ్రిటిష్ ప్రకటనను దానిపైగూర్చిన వివరాలను తెలియజేశాడట. ఆ ప్రకటనను అమలుజరపాలంటే ఎలాంటి కార్యక్రమం తీసుకోవాలో కూడ ఆయన వివరించాడని తెలుస్తున్నది.

విశాఖపట్టణం రేవు పెద్దది చేయబడుతుంది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16

1946 మే నెలలో పోర్టుల కమిటీవారిచ్చిన రిపోర్టుమీద భారత ప్రభుత్వం తన నిర్ణయాలను నేడు ప్రకటించింది.

దానిలో విశాఖపట్టణం రేవును మంచి లోతయిన రేవుగ పెద్ద ఓడలు వచ్చేటందుకు వీలుగా తయారుచేయాలని నిర్ణయం చేసినట్లు చెప్పారు. కలకత్తావద్ద ఓడలు వెళ్ళేటందుకు అనువు వుండేటంత పెద్ద కాలవ తవ్వించేటందుకై స్కీమును పునరాలోచించాలన్నారు. విశాఖపట్టణం, కలకత్తాల మధ్య పెద్ద లోతు రేవు అవసరమే కాని, కాకినాడ పనికిరాదన్నారు.

కథియావార్ సంస్థానాలలో పెద్ద రేవులను నిర్మించడం, రైల్వేలు కలపడం, సుంకాల పద్ధతి ఒకదానికొకటి ముడిపడి వున్నాయి గనక ఆయా సంస్థానాలతో కేంద్ర ప్రభుత్వం చర్చించాలన్నారు.

ఓఖా రేవును పెద్దరేవుగా మార్చడం విషయం ఆలోచించాలన్నారు, మార్మగోవా కొచ్చిన్ లమధ్య పెద్దరేవు అవసరమూ అనేది నిర్ణయించి, తర్వాత అందుకై కార్వార్ ఉపయోగపడుతుందో లేదో ఆలోచించాలన్నారు, తిరువాన్కూరు రేవు పెంపుదలచేసే అభిప్రాయం కొచ్చిన్ హార్బరు అభివృద్ధి నిర్ణయానికి వ్యతిరేకం గనక తిరువాన్కూరు ప్రభుత్వం అటువంటి ఏర్పాట్లుచేసేటందు భారత ప్రభుత్వంతోనూ కొచిన్ ప్రభుత్వంతోనూ సంప్రదించవలసి వుంటుందన్నారు,

రోడ్లు, నీటి సౌకామార్గాలు మధ్యవుండవలసిన పరస్పర సంబంధాలు రేట్లనిర్ణయాలు మొదలగు విషయాలను ప్రభుత్వం చర్చించదనీ, ఆ విషయమై సంఘం ఏర్పడానికై రహదారిబోర్డును నియమించాలి.

Edited, Printed & Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Mogalrajapuram—Bezwada

END OF ISSUE